# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 25 సెప్టెంబర్ 2025


# రైతు ద్రోహి కాంగ్రెస్.. ప్రజా ద్రోహి బీజేపీ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ సర్కార్ సామాన్యుడి నడ్డి విరుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు మండిపడ్డారు. యూరియా కోసం రోడ్డెక్కిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం రేవంత్ రెడ్డి సిగ్గుమాలిన పనితనానికి నిదర్శనమన్నారు. ఇక జీఎస్టీ పేరుతో ఎనిమిదేళ్లుగా ప్రజల నుంచి రూ.15 లక్షల కోట్లు దోచుకున్న ప్రధాని మోడీ, ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి పండుగ చేసుకోవాలనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.




**యూరియా అడిగితే రైతులపై థర్డ్ డిగ్రీ. ఇదేనా రాహుల్ చెప్పిన 'మొహబ్బత్ కీ దుకాణ్'**

**జీఎస్టీ పేరుతో 8 ఏళ్లలో రూ.15 లక్షల కోట్లు దోచుకున్నందుకు పండుగ చేసుకోవాలా దోచుకున్న సొమ్మును ప్రజలకు పంచాలి**

**చంద్రబాబు కోసమే మేడిగడ్డను పట్టించుకోని కోవర్టు రేవంత్**

**కేటీఆర్ సమక్షంలో తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్‌లో చేరిన కరీంనగర్ కు చెందిన డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు**

కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం)

కరీంనగర్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు ఒంటెల రోహిత్ రెడ్డి, గోగుల గౌతమి రెడ్డి (సీనియర్ గైనకాలజిస్ట్) బుధవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన కేటీఆర్ , కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని కేటీఆర్ విమర్శించారు. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ రెడ్డిది సిగ్గుమాలిన ప్రభుత్వం. యూరియా కోసం రైతులు రోడ్డెక్కితే పోలీసులతో పొట్టు పొట్టు కొట్టిస్తున్నారు. సూర్యాపేటలో యూరియా ఆందోళనలో పాల్గొన్న గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఈ దాష్టికాన్ని మేము వదిలిపెట్టం. ఎస్సీ, ఎస్టీ, మానవ హక్కుల కమిషన్ల దృష్టికి తీసుకెళ్తాం. రైతులను కొట్టడమేనా రాహుల్ గాంధీ చెప్పిన 'మొహబ్బత్ కీ దుకాణ్'? పాత రోజులు తెస్తానన్న రేవంత్ రెడ్డి అన్నంత పని చేసి, రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పిస్తున్నాడు. ఈ దుస్థితి తెలంగాణకు ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలి" అని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హామీలివ్వడం, వాటిని గాలికొదలడం తప్ప చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు.జీఎస్టీలోని అడ్డగోలు స్లాబులతో 8 ఏళ్లలో రూ.15 లక్షల కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి, ప్రజలను పండుగ చేసుకోమనడం మోసం కాదా? దోచుకున్న ఆ డబ్బంతా తిరిగి ప్రజలకు చెల్లించాలి. నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది? 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, పేదలందరికీ ఇళ్లు, బుల్లెట్ రైళ్లు వంటి హామీలను నిలబెట్టుకోలేకపోయారు. కానీ, దేవుడి పేరు చెప్పి ఎన్నికల్లో గెలుస్తున్నారు. రూ.350 ఉన్న సిలిండర్‌ను రూ.1200, రూ.65 ఉన్న పెట్రోల్‌ను రూ.100 దాటించారు. వీటి ధరలు తగ్గిస్తే ప్రజలు పండుగ చేసుకుంటారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండు సున్నా అని కేటీఆర్ విమర్శించారు. పకోడీలు అమ్మడాన్ని కూడా ఉద్యోగంగా చెప్పుకోవడం బీజేపీ నేతల మూర[illegible]త్వం అన్నారు. శ్రీరాముడు కూడా బీజేపీ మోసాన్ని గ్రహించి అయోధ్యలో ఆ పార్టీని ఓడించారని చెప్పారు. మోడీ, చంద్రబాబు ఆడిస్తున్నట్లు ఆడుతున్న కోవర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుంటే తప్పులేదు గానీ, కేసీఆర్ 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారు. రూ.93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా సాధ్యమో ప్రజలు కూడా ప్రశ్నించలేదు. అవినీతి జరిగి ఉంటే బ్యారేజీలు, పంప్‌హౌస్‌లు, సొరంగాలు ఎవరు కట్టారు. అని కేటీఆర్ నిలదీశారు.గత ఎన్నికల్లో ఓటమికి ప్రజలను నిందించాల్సిన అవసరం లేదని, నాయకులుగా తామే విఫలం అయ్యామన్నారు కేటీఆర్. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయనంతగా కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి చేశారు. కానీ, పదేళ్లలో మనం చేసిన పనులను ప్రజలకు సరిగ్గా చెప్పుకోలేకపోయాం. నాయకులుగా మనమందరం విఫలమయ్యాం. డాక్టర్ గౌతమి రెడ్డి స్ఫూర్తితో విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి వచ్చి తెలంగాణను కాంగ్రెస్, బీజేపీల నుంచి కాపాడుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "'స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష' అన్న జయశంకర్ సార్ మాటలను నిజం చేయాలి. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు, నీళ్లు, యూరియా ఎలా వచ్చాయి కాంగ్రెస్ రాగానే ఎందుకు కరువ య్యాయి? రేవంత్ రెడ్డికి సత్తా లేకపోవడమే ఇందుకు కారణం. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు కేసీఆర్ ఆపలేదు. తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన రాష్ట్రాన్ని 'క్యాన్సర్ పేషెంట్' అంటూ రేవంత్ పరువు తీస్తున్నాడు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కరీంనగర్ ప్రజలు మరోసారి చైతన్యవంతమైన తీర్పు ఇవ్వాలి అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



## కార్యదర్శి కోసం గ్రామసభ అడ్డగింత

హుస్నాబాద్/అక్కన్నపేట సెప్టెంబర్ 24 నినాదం

అక్కన్నపేట రేగొండ గ్రామంలో పెర్మినేట్ కార్యదర్శిని నియమించాలని కోరుతూ గ్రామస్తులు గ్రామసభను అడ్డుకొని ఏపీవో ప్రభాకర్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ లేకపోవడంతో పాలన కుంటూ పడిందన్నారు. గ్రామంలో సహాయక సిబ్బంది కూడా పనిచేయడం లేదని గ్రామమంతా మురికి కంపుతో రోడ్లపైనే పడేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే పర్మినెంట్ కార్దర్శిని నియమించాలని కోరుతూ గ్రామసభను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించండి

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం)

నిధులు మంజూరు చేసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, పెండింగ్ పనులలో వేగం పెంచి సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులను కోరారు. బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఉప కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలన్నారు. అవసరమున్న చోట రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అయన తెలియచేసారు. అలాగే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఎదురయ్యే పలు సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని తెలిపారు. చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదని తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ మెహ్రా, ఏసీపీ వెంకటరమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా రోడ్లపై నిలిపిన వాహనాలపై కేసు నమోదు

మునుగోడు సెప్టెంబర్ 24 (నినాదం)

మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ ఎన్ హెచ్ 65 హైవే రోడ్డుపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా, రోడ్డుపై నిలిపి ఉండటం కారణంగా ఇతర వాహనాలు డీసీఎం ను ఢీకొనే ప్రమాదం ఉన్నందున, వాటిని తెల్లవారు జామున 3 నుండి 4 గంటల ప్రాంతంలో ఆరు డీసీఎంలను మరియు డ్రైవర్లను, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. అట్టి వాహనాలపై డ్రైవర్ల పై, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## హుజురాబాద్ సూపర్ మార్కెట్లో అగ్నిప్రమాదం

జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం)

హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్లోని మల్లికార్జున సూపర్ మార్కెట్ లో పార్క్ చేసిన కారు దగ్ధం అయ్యింది.హుజూరాబాద్ పట్టణం లో అగ్నిప్రమాదం జరిగింది.ఉదయం పట్టణం లోని మల్లికార్జున సూపర్ మార్కెట్ యజమాని సంతోష్ ఇంట్లో పార్క్ చేసి ఉన్న కారులో మంటలు చెలరేగాయి.ఉదయం కార్ స్టార్ట్ చేసే సమయంలో మంటలు వస్తున్న విషయం గమనించిన సంతోష్ మంటలను ఆర్పే ప్రయత్నం చేశాడు.మంటలు అదుపులోకి రాకపోవడం తో ఫైర్ ఇంజిన్ కు సమాచారం అందించారు దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ మంటలను అర్పింది.కారు తో పాటు లిఫ్ట్ , ఫర్నిచర్, టైల్స్ కాలిపోయాయనీ సంతోష్ తెలిపాడు.



## జమ్మికుంటలో చేనేత 24వ సర్వసభ్య సమావేశం

జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం)

జమ్మికుంట పట్టణంలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘం 74వ వార్షిక మరియు 24వ సర్వసభ్య సమావేశం జరిగింది.శతరంది చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో జరిగిన 74 వ వార్షిక సమావేశానికి ముఖ్యఅతిథిగా డెవలప్మెంట్ అధికారి ఆధార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఉడత రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట చేనేత సహకార సంఘం మాత్రమే కూలీరేట్లను పెంచడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా గత సంవత్సరం ఆగస్టు మాసంలో రుణమాఫీ జరగాల్సి ఉండేదని ఉన్నత అధికారులకు ఈ విషయం తెలియ జేయగా మరో నెల రోజుల్లో రుణమాఫీ సైతం మాఫీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపినట్లు వెల్లడించారు. సంఘంలో పనిచేసే చేనేత కార్మికులు కార్మికులు తీసుకున్న రుణాన్ని ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని వారు డిమాండ్ చేయడంతో పాటు సకాలంలో ముడి సరుకులు అందకపోవడం వల్ల పని దినాలు తగ్గుముఖం పడుతున్నాయని దీనివల్ల తాము ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు వెల్లడించారు. సంఘం ఎదుర్కొంటున్న సమస్య లను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని డెవలప్మెంట్ అధికారి ఆధార్ పేర్కొన్నారు.

## తేజస్ డిఫెన్స్ అకాడమీ ఫ్రెషర్స్ పార్టీ

**మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు**

కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం)

కరీంనగర్ పట్టణ కేంద్రంలో కొత్తపల్లి తేజస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ పార్టీ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ముందుగా తేజస్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం , విద్యార్థులు ఎమ్మెల్యే విజయరమణ రావుకి ఘనస్వాగతం పలికారు. తదుపరి ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే విజయరమణ రావు అభినంధించారు. ఈ కార్యక్రమంలో తేజస్ డిఫెన్స్



అకాడమీ చైర్మన్ సతీష్ రావు, అకాడమీ యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగ తెలంగాణ ఆచార సంప్రదాయానికి ప్రతీక

**పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం)

కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బతుకమ్మ సంబురాలు నగరంలోని మహాత్మా జ్యోతిబా మైదానంలో బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సంబరాలకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ వందల ఏళ్ల నాటి ఆచార, సాంప్రదాయమని, ఈ పండగ మరో వెయ్యేండ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మహిళలంతా ఐక్యంగా, సంతోషంగా ఉండాలన్నారు. మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా తోడ్పాటు అందించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ఎప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. కోటి మందిని కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పం దిశగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని అన్నారు. వారు సమాజంలో భాగమని, వారిని గౌరవించాలని సూచించారు. ఇప్పటికే హైదరాబాదులో 40 మంది ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ లో ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆచార సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ఆకాంక్షతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. గ్రామీణ, పట్టణాల్లో బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. హైదరాబాదులో టూరిజం అభివృద్ధి ఘనసీయంగా చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, మహిళా కమిషన్ రాష్ట్ర చైర్పర్సన్ నేరెళ్ల శారద, తెలంగాణ ఉమెన్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్నారు. మహిళలతో బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు పాల్గొన్నారు.అంగన్వాడి టీచర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, డి ఆర్ డి ఏ సభ్యులు, మహిళా పోలీసులు, అధికారులు ఉద్యోగులు సిబ్బంది ఈ ఉత్సవాల్లో పాలు పంచుకున్నారు.

# అభివృద్ధి కోసం కలిసికట్టుగా నడుద్దాం


**నాకు ధన్యవాదాలు వద్దు మీకే కృతజ్ఞతలు**

**గన్నేరువరం మండల ప్రజలు, ఎమ్మెల్యే కవ్వంపల్లితో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం)



మానేరు వాగు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషిచేసి రూ. 77 కోట్లు మంజూరు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి బుధవారం రోజున మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, గన్నేరువరం మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో బండి సంజయ్ కుమార్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ధన్యవాదాలు తెలియజేసిన వారందరికీ తిరిగి కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి సహకారంతోనే నేడు మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమయిందన్నారు. ప్రజల బలమైన కోరిక, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పట్టుదల నన్ను ముందుకు నడిపించాయని , ఆ దిశలోనే కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ కి పలుమార్లు వంతెన నిర్మాణం కోసం విజ్ఞప్తి చేసి రూ 77 కోట్లు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల కోసం.రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని బండి సంజయ్ కోరారు. ముఖ్యంగా గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పోరాడు తున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లుసహా అనేక ఉ ద్యమాలు నిర్వహించారు. తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో బండి సంజయ్ కుమార్ వారి ఉద్యమానికి బాసటగా నిలిచారు. గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కేంద్రంలో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి వచ్చింది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, ఆ శాఖ ఉ న్నతాధికారులను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గడ్కరీ తాజాగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు. మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు గుండ్లపల్లి పోతూరు రోడ్, బావూపేట ఖాజీపూర్ రోడ్డు నిర్మాణంవల్ల గన్నేరు వరంతోపాటు బెజ్జంకి, ఇల్లంతకుంట, కొత్తపల్లి, కరీంనగర్ మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ బ్రిడ్జి లేకపోవడంవల్ల గన్నేరువరం నుండి కరీంనగర్ కు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. దాదాపు 40 కి.మీల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. తాజాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యితే దాదాపు 30 కి.మీలకు పైగా దూరం తగ్గనుంది. చదువుకోవడానికి ప్రతిరోజు కరీంనగర్ వెళ్లే విద్యార్థులతోపాటు వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరబోతోంది. ఈ బ్రిడ్జి నిర్మించాలంటూ దశాబ్దన్నర కాలంగా పోరాడుతున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ తీరబోతోంది. వీరంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు అన్నారు.




- స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు కొలిక్కి!
- జనరల్ స్థానాల్లో గణనీయ మార్పులు...
- అత్యంత గోప్యత ప్రదర్శిస్తున్న అధికారులు
- ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూపులు
- గణనీయంగా పడిపోయిన జనరల్ స్థానాలు

# రిజర్వేషన్లపైనే అందరి చూపు!

**కోదాడ, సెప్టెంబర్ 24(నినాదం):** జిల్లాలో స్థానిక సంస్థల రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రెండు రోజులుగా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి తీవ్ర కసరత్తు చేశారు. ప్రధానంగా జెడ్పీ సీఈఓ, డీపీఓ, ఆర్డీఓలతో పాటు అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలతో రెండు రోజులుగా సమావేశాలు నిర్వహించారు. మండలాల్లో ఉన్న జనాభా, ఇందులో ఎస్సీ, ఎస్టీలకు గతంలో కేటాయించిన బీసీ జనాభా గతంలో రిజర్వేషన్, ప్రస్తుతం కేటాయించాల్సిన స్థానాలపై చర్చించారు. ఈ క్రమంలో 2019 రిజర్వేషన్ల వివరాలను సేకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించగా మిగిలిన స్థానాలను జనరల్ కేటగిరీకి కేటాయించి మొత్తంగా రిజర్వేషన్ల కసరత్తు జరిగినట్టు సమాచారం.

**వీరి సమక్షంలోనే..**

జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు, 4388 వార్డు లు, 235 ఎంపీటీసీ స్థానాలు, 23 జెడ్పీటీసీ, ఎం పీపీ స్థానాలు ఉన్నాయి. ఎంపీటీసీ, సర్పంచ్ల రిజర్వేషన్లను ఆర్డీఓల సమక్షంలో, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీఓలు, జెడ్పీటీసీ, ఎంపీపీల రిజర్వేషన్లను కలెక్టర్ ఆధ్వర్యంలో ఖరారు చేసినట్టు సమాచారం. ఏ స్థానం ఎవరికి రిజర్వ్ చేశారో తెలుసుకునేందుకు ఆశావహులు ప్రయత్నాల్లో ఉన్నారు. కాగా 2019 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 475 స్థానాలకు గాను ఎస్సీలకు 97 స్థానాలు, ఎస్టీలకు 111 స్థానాలు, బీసీలకు 65 స్థానాలను కేటాయించారు. ఇందులో జనరల్ కేటగిరిలో 202 స్థానాలు కేటాయించారు.

**రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ...**

ప్రభుత్వ ప్రకటన కోసం నేడో లేదా రేపో అధికారిక స్పష్టత వస్తుందన్న ఊహాగానంతో అభ్యర్థుల శిబిరాలు ఉత్కంఠలో ఉన్నాయి. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల చర్చలు వేడెక్కి, పంచాయతీ స్థాయి జట్లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఆశావహులు తక్షణమే వ్యూహాలను మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. పార్టీల మార్పు దిశగా..కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీలు అధికారిక లిస్టులో వెలువడే వ్యూహాలను సవరించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల శాతం పెరగడం వల్ల పల్లెల్లో బలమైన స్థానిక నాయకులకు మద్దతుగా మారే పార్టీలు అంచనా వేస్తున్నాయి.

**ప్రజల్లో ఆసక్తి...**

గ్రామాల్లో రిజర్వేషన్ల చర్చలు ఊపందుకోవడంతో స్థానిక ప్రజల్లో ఆసక్తి పెరిగింది. పంచాయతీ రాజ్ శాఖలు చెబుతున్న దాని ప్రకారం, మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య, వార్డుల విభజన, మహిళా రిజర్వేషన్ల శాతం కూడా ఈ సారి సమగ్రంగా ప్రకటించనున్నారు. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కి, అభ్యర్థుల వ్యూహాలు సవరించుకునే పరిస్థితి. ప్రధాన పార్టీలు బలమైన స్థానిక సమీకరణలను పునర్వ్యవస్థీకరించే . ప్రయత్నాలు మొదలయ్యాయి

# మధ్య తరగతి కుటుంబానికి మోది ఊరట

- మోదీ చిత్రాపటానికి పాలాభిషేకం
- పేద మధ్య తరగతి కుటుంబాలకు బాసటగా నిలిచిన మోది
- జీఎస్టీ ప్రచార అభినయ్ జిల్లా కన్వీనర్ ప్రదీప్ కుమార్ గౌడ్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 24 (నినాదం) :** జి ఎస్ టి తగ్గించి ప్రధాన మంత్రి నరేంద్ర మోది పే ద మధ్యతరతి కుటుంబాలతో పాటు నిరుపేద వి ద్యార్థులకు ఊరట కపించారని బిజెపి నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచారఅభియాన్ జిల్లా కన్వీనర్ అమర గా ని ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం పెద్ద పల్లి జిల్లా జూలపల్లిమండల కేంద్రంలోప్రధాని మో దీ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ,మోదీ ప్రభుత్వం పేదల, రైతుల, విద్యార్థుల, మధ్యతరగతి కుటుం బాల, ఎం ఎస్ ఎస్ ఈ ఎస్ అందరి జీవితాన్ని సు లభతరం చేయడానికిజి ఎస్ టిలో 28 శాతం నుం చి 18,18 శాతం నుంచి 5 శాతం 12. శాతం నుం చి 5 శాతం 18 శాతం నుంచి 0 శాతం వరకు భా రీ తగ్గింపులు చేసిందన్నారు. మహిళలు, గృహిణు లు ఆనందంగా చెబుతున్నారని ఇంటి ఖర్చులు తగ్గడం వల్ల పండుగలలో మరింత సంతోషం వ చ్చిందన్నారు. ఇది మాకు మోదీ కానుక అని సం తోషిస్తున్నారు అని చెప్పారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని,పండుగల సమయంలో పేద కుటుంబా లకు ఇది నిజమైన బహుమతి అన్నారు.రైతు ఖ ర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం ని ర్ణయం తీసుకుందని తెలిపారు. విద్యార్థులపై భా రమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కు వ చేయబడిందని వివరించారు. మధ్యతరగతి కు టుంబాల కలల వాహ నాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా, సామాన్యుడికల నెరవే రిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణు లు యాంసాని కొమురయ్య, అలుబోజు శ్రీనివాస్, భూసారపు రవీందర్ గౌడ్, దొడ్ల రాజిరెడ్డి, కంచి శ్రీ నివాస్, మానుమండ్ల నర్సింగం, మాధవ రెడ్డి, ప్ర తాపరెడ్డి,ఐలయ్య బాలయ్య,రైతులు గ్రామ ప్రజ లు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**చేవెళ్లలో మణికంఠ బేక్స్, కేక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే.**



**చేవెళ్ళ సెప్టెంబర్ 24(నినాదం) :** యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వాకులు గౌండ్ల శివకుమార్, బి ప్రదీప్ లు నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ బేక్స్, కేక్స్ ను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత వ్యాపార రంగంలో అడుగుపెట్టడం అభినందనీయమని, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృధా చేసుకోవద్దని యువతకు సూచించారు. స్థానిక వ్యాపారాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. వినియోగదారులను ఆకర్షించేలా నాణ్యమైన పదార్థాలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు,దామరగిద్ద మాజీ సర్పంచులు వెంకటేశం గుప్తా, మధుసూదన్ గుప్తా, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు గౌండ్ల వెంకటయ్య, సత్తయ్య, శ్రీనివాస్, మహేందర్, సత్యనారాయణ దుర్గాప్రసాద్, రాజు, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, న్యాయవాది రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## వీధి వ్యాపారులకు చేయూతగా లోకకళ్యాణ మేళ

**మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి**



**కోదాడ, సెప్టెంబర్ 24(నినాదం):** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న లోకకళ్యాణ మేళలో భాగంగా వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి బుధవారం తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... .వీధి వ్యాపారులకు పీఎం స్వానిధి పథకం కింద మొదటి విడతలో 15 వేల రూపాయలు, రెండో విడతలో 25 వేల రూపాయలు, మూడో విడతలో 50 వేల రూపాయల రుణాలు మంజూరు చేసి, వారి వ్యాపారాల విస్తరణకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. వ్యాపారుల కుటుంబ సభ్యుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి వారికి వివిధ రకాల బీమా పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారుల కోసం ఆహార భద్రత, పరిశుభ్రతపై ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. శుభ్రత, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ వసంత్ కుమార్, సి ఓ వెంకన్న, పోస్టల్ డిపార్ట్మెంట్ శివాని, సిఎల్ఆర్పి రాణి, డిఇఓ జ్యోతి, టిఎల్ఎఫ్ ఆర్ పి లు ధనమ్మ, అర్చన ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందాలి

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ, వస్త్ర రంగంలో సరికొత్త వరబడిన సృష్టించాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ లో ఏ1 మై స్టైల్ క్లాత్ షో రూమ్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరలకు అందించి వారి మన్ననలు పొందాలని తెలియజేసారు. అలాగే నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి రంగాల వైపు దృష్టి సారించి, ఎవరికి నచ్చిన రంగాన్ని వారు ఎంచుకొని ఆర్థికంగా రాణిస్తూ, మరో నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆహార అలవాట్లతో పోషకాహార లోప నివారణ

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 24 (నినాదం):** జాతీయ పోషకాహార మాసోత్సవం(పోషణ్ మాస్) సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సమాచార సంస్థ (సీబీసీ) ఆధ్వర్యంలో అందరికీ పోషకాహారంపై మిర్యాలగూడలో పోషణ అభియాన్ పై నిర్వహిస్తున్న మూడు రోజుల చాయా చిత్ర ప్రదర్శన, అవగాహన కార్యక్రమాన్ని శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖ, స్వయం సహాయ సంఘాల సభ్యులతో పాటు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాజా ఆహార మార్గదర్శకాలు, స్థూల-సూక్ష్మ పోషకాల ప్రాధాన్యం, ఆహారంలో పోషక వివరాలను గుర్తించే విధానం వంటి అంశాలతో కూడిన ఫోటో ప్రదర్శనను నిర్వహించారు. ఎగ్జిబిషన్ లో ప్రదర్శించిన వివిధ చిత్రాల వివరాలను సీబీసీ సహాయ సంచాలకులు జీ.కోటేశ్వర రావు ఎమ్మెల్సీ కి తెలిపారు. ఎన్ఐఎన్, ఎఫ్ఎస్ఎస్ఏఐల సమన్వయంతో కేంద్ర సమాచార సంస్థ ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించింది. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో అందరికీ పోషకాహారం ఇతివృత్తంపై మొత్తం 40 అంశాలను ప్రదర్శించారు. ఇలా తెలుగులో ఏర్పాటు చేయడం వల్ల సమాచారం మరింత ఎక్కువ మందికి చేరుతుందంటూ ఎమ్మెల్సీ ప్రశంసించారు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, న్యూట్రి హబ్ కూడా ఈ కార్యక్రమంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇప్పటికీ మహిళలు, చిన్నారుల్లో పోషణ లోపం కొనసాగడం విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోషకాహార అంశాలపై అవగాహనతో కూడిన సమాచారాన్ని ప్రజలందరికీ చేరవేయడంతో మార్పు రావాలనీఆకాంక్షించారు. పోషకాహారంపై సామాజిక అలవాట్లు, పరివర్తన తేవడమే పోషణ్ అభియాన్ లక్ష్యమన్నారు. రక్తహీనత నిర్మూలన, విటమిన్లు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడంపై, కౌమార బాలికలు, గర్భిణులు, బాలింతలపై మరింత శ్రద్ధ పెట్టాలని కోరారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కేవీ కృష్ణవేణి మాట్లాడుతూ ఈ నెల17 నుంచి అక్టోబరు 16 వరకు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోషణ్ బీ పడాయి బీ పథకం అంగన్వాడీ కేంద్రాలను పోషకాహారం, విద్య అందించే సమీకృత హబ్లుగా మారుస్తుందని తెలిపారు. శారీరక, మానసిక వికాసం పెంపొందించి మంచి భవిష్యత్తు ఇస్తుందన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించేందుకు అందరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దాన్ని సాకారం చేసే దిశగా చేపట్టిన చిరు ప్రయత్నమే ఈ ఫోటో ఎగ్జిబిషన్' అని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, వైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ సతీష్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్య బతుకమ్మ పోటీలు కార్యక్రమంలో సీబీసీ ఆరోగ్య బతుకమ్మ, పోషక వంటలు పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ బహుమతులు అందచేశారు. అనంతరం ఆరోగ్య బతుకమ్మలతో ఆట పాటలు నిర్వహించారు. చిరు ధాన్యాల బతుకమ్మ, కూరగాయల బతుకమ్మ, ఆకు కూరల బతుకమ్మలు ఆకట్టుకున్నాయి.

## కూరగాయల అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత

**శాకంబరీ అవతారంలో దుర్గాభవానీఅమ్మవారు.. ఆలయ చైర్మన్ వలస నీలయ్య**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 24 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసాల మార్కండేయ దేవాలయంలో దుర్గాభవానీశరన్నవ రా త్రులు వైభవంగా జరుగుతున్నాయని ఆలయ చై ర్మన్ వలస నీలయ్య అన్నారు. నవరాత్రులు మూ డవ రోజైన బుధవారం దుర్గాభవానీ అమ్మ వారు కూరగాయల అలంకరణ శాకంబరి అవతారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి ఇచ్చారు. భ క్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కా ర్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు వలస భాస్కర్, పెగడ కిషన్, రమేష్, గుండేటి రమేష్,ఆంజనేయులు,బుర్ర సునీల్, ఎ లగం శ్రీనివాస్,ఆగండ్ల శ్రీనివాస్,మాదూరి ప్రసాద్, తన్నీరు ఆనందం, గ్రామపుర ప్రముఖులు తదిత రులు పాల్గొన్నారు.

## మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



**మంథని, సెప్టెంబర్ 24 (నినాదం) :** మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి మెగా హెల్త్ క్యాంపు గురువారం నిర్వహించడం జరుగుతుందని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపులో బిపి, షుగర్, టుడి ఎకో, జి ఆర్ బి ఎస్, ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వ హించడం జరుగుతుందని ఉచిత క్యాంపును సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం
- కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులు అందజేత



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 24(నినాదం) :** పేదింటి ఆడపడుచుల అండ గా సీఎం రేవంత్ రె డ్డి ప్రభుత్వం నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజయ రమణరావు స్పష్టం చేశారు. సు ల్తానాబాద్ మండలకేంద్రంలోనియశోద నరహరి ఫంక్షన్ హాల్ బుధవారం కళ్యాణ లక్ష్మి,షాది ము బారక్ చెక్కులను 96 మంది లబ్ధిదారులకు పంపి ణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రా ష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకుల ను ఎదుర్కొంటూనే అభివృద్ధి,ప్రజాసంక్షేమ కార్య క్రమాలను ముందుకు తీసుకువెళ్లడంజరుగుతుం దన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్ర యాణంతో పాటు ఉచిత కరెంటు,రెండు లక్షల రు ణమాఫీ,ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేద లకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ షాపుల్లో సన్న బి య్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లే కుండా వడ్ల కొనుగోలు చేశామ న్నారు. ప్రభుత్వ అ భివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎ న్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మ న్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,వేగోళం అబ్బయ్య గౌడ్, మా ర్కెట్ వైస్ చైర్మన్గణేష్,మాజీ మార్కెట్ చైర్మన్ సా యిరి మహేందర్,బిరుదు కృష్ణ,పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గాయత్రి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 24 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో శ్రీ భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు శ్రీ గాయత్రి దేవి రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి కలశ స్థాపన గణపతి పూజా స్వస్తి పుణ్య హావా చలనం చతుష్షష్ఠి సహిత లలితా సహస్రనామ పారాయణ వేదాలకు మూలమైన శ్రీ గాయత్రి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి చతుర్వేద పారాయణం అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి కిషన్ రావు ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్ సందీప్ శ్రావణ్ శరత్ చంద్ర, శివకుమార్ భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 24 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల రాజేష్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి ఆద ర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కొనియాడారు. నియోజకవర్గంలోని కల్వకుర్తి, ఆమనగల్లు మున్సి పాలిటీల అభివృద్ధి కోసం ఒక్కొక్క దానికి రూ.15 కోట్లు మంజూరైనట్లు ఆయన చెప్పారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకులు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో చూపెట్టాలని ప్రశ్నించారు. నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు మిమ్మల్ని ఎందుకు ఓడిస్తారని నిలదీశారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం 18 నెలల్లో చేసి చూపించామని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం విడతల వారిగా నిధులు మంజూరు చేయించుకొని పూర్తిస్థాయిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో అంతర్గత రహదారులు అధ్వానంగా తయార య్యాయని సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డుపై మురుగునీరు పారుతోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పని చేద్దామని ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మండలానికి ఒక గ్రంథాలయాన్ని రూ.2 లక్షలు సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటానని నష్టపరిహారాన్ని మార్కెట్ విలువ కంటే అదనంగా రైతులకు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఎవరికి నష్టం వచ్చిన ప్రభుత్వంతో పోరాడుతానని రైతులకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మిస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తను కట్టుబడి ఉన్నానని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా కమిటీ మెంబర్ చారకొండ వెంకటేష్,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లా రాములు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొండలు, మన్సూర్ రమకాంతరెడ్డి, యువ నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో కనిపించని అభివృద్ధి



**వికారాబాద్, సెప్టెంబర్ 24(నినాదం):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత కూడా పరిగి నియోజక వర్గంలో అభివృద్ధి కనిపించడం లేదని టిజెఏసీ చర్మన్ ముకుంద నాగేశ్వర్ బుధవారం విడుదల చేసిన ప్రకనలో పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఒక్క ఎకరాకు కూడా గోదావరి నది నుండి 2008లో శంకుస్థాపన చేసిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నీళ్ళు కృష్ణానది నుండి 2015లో శంకుస్థాపన చేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నీళ్లు రాలేదన్నారు. 2018లో ప్రభుత్వం సుమారు 6 కోట్లు మంజూరు చేసినా ఇప్పటి వరకు అసంపూర్తిగా ఉన్న లక్నాపూర్ ప్రాజెక్ట్ సుంధరీకరణ, పూడికతీత పనులు సకాలంలో పూర్తి ఉంటే ఇప్పుడు ఉన్న నీటి మట్టం రెట్టింపుగా ఉండేదన్నారు. పరిగి మున్సిపాలిటీలో ప్రారంభం కాని పనులు, 2015లో మంజూరైన రైతు బజారు అసంపూర్తి పనులు 2022లో మంజూరైన వెజ్ నాన్ వెజ్ మోడల్ రైతు మార్కెట్ ఉపయోగం ఇంకెన్నాళ్లలకు వస్తాయని ప్రశ్నించారు. పట్టణ ప్రజల దశాబ్దాల పోరాట ఫలితంగా నాలుగేళ్ల క్రితం ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి, విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడానికి చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణలో పరిపాలనా సౌలభ్యం కొరకు ఎన్నో మార్పులు చేపట్టినా పరిగి నియోజకవర్గంలో నూతన పరిగి రెవెన్యూ డివిజన్, కంకల్ మరియు దిర్సంపల్లి నూతన మండలాలు, బాబాపూర్ ఇతర అవసరాలున్న గ్రామ పంచాయితీల ఏర్పాటు నేటికి జరగకుండా ఉంటే సుపరిపాలన ఎలా సాధ్యమవుతుందని అన్నారు. ఎనిమిది ఏళ్ళ క్రితం ఏర్పడిన పరిగి నూతన మునిసిపాలిటీ ప్రజలపై పన్నుల భారానికే తప్ప పన్నుల భారం పెరిగినట్టుగా పట్టణ అభివృద్ధి సూచికలైన అంతర్గత రోడ్లు, అండర్ గ్రౌండ్ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ, పార్కుల అభివృద్ధి, పట్టణ సుందరీ కరణ మరియు నూతన మున్సిపల్ భవన నిర్మాణము తదితర మౌలికవసతుల కల్పనలో పాలకులు విఫలమైయ్యారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నటువంటి పరిగి మున్సిపల్ లోని వేణుగోపాల స్వామి ఆలయం, దోమ మండలం సంజీవ్ నగర్ లోని సంజీవ స్వామి ఆలయం అభివృద్ధి మరియు నియోజకవర్గమంతా ఉన్న ఆలయం భూముల పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాభివృద్ధిలో భాగంగా పరిగిలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్టడీ సర్కిల్ ఏర్పాటు అడిఆశలుగానే మిగిలాయని వివరించారు. పరిగి హైవే ఎప్పటికీ పూర్తవుతుందో తెలియని దుస్థితి ఉందన్నారు. ఇప్పటికీ గుంతలు లేని రోడ్లు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాని తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 24(నినాదం):** నల్గొండ జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఊపందుకున్నాయి. మూడవరోజు ఎన్జీ కళాశాల మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ను ఆడి పాడారు. ఎన్జీ కళాశాల మైదానంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి, మెప్మా, జిల్లా కార్మిక శాఖ, జిల్లా క్రీడలు ,యువజన అభివృద్ధి శాఖ బతుకమ్మను నిర్వహించాయి. ఎన్ జి కళాశాల మైదానంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను ప్రజలు పెద్ద ఎత్తున తిలకించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ ఆలీ ,ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ,తదితరులు ఈ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కాగా బుధవారం ఎన్ జి కళాశాల మైదానంలో వ్యవసాయ, అనుబంధ శాఖలైన ఉద్యాన, సెరికల్చర్ ,పశుసంవర్ధక శాఖ, హ్యాండ్లూమ్స్, తదితర శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించనున్నారు.

## కోదాడకు నేడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక

**కోదాడ, సెప్టెంబర్ 24(నినాదం):** నేడు కోదాడకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రానున్నారు.మోతే, కోదాడ రూరల్, చిలుకూరు, మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని బుధవారం అధికారులు తెలిపారు.నేడు సాయంత్రం 6:00 నుండి మోతే మండలం విబులాపురం లో విబులాపురం నుండి నాయకన్ గూడెంవరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కోదాడ పట్టణంలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన, కోదాడ మండలం గుడిబండ గ్రామంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, చిలుకూరు నుండి జెర్రిపోతుల గూడెం వరకు బీటీ డబల్ రోడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమాలలో మంత్రి పాల్గొనునున్నారు

## స్వర్గీయులు నూకల నరేష్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలి

### మరిపెడ మండల యూత్ జనరల్ సెక్రటరీ అఖిల్ నాయక్



**దోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 24(నినాదం):** జననేత స్వర్గీయులు నూకల నరేష్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారి యువ నాయకుడు అభినవ్ రెడ్డి తో నివాళు లర్పించిన అఖిల్ నాయక్ మరిపెడ మండల యూత్ జనరల్ సెక్రెటరీ,జననేత మీ జ్ఞాపకాలను మా గుండెల్లో నింపుకొని మీ అడుగుజాడలో నడుస్తామని, మీలాంటి నాయకుడు దొరకడం మాకు అదృష్టం,మీరు చేసిన మంచి జనాలలో జనాల గుండెల్లో నిలిచిపోయినాయి.సమాజాన్ని వెలుగు దిద్దిన గొప్ప నాయకులు శాశ్వతంగా మా హృదయాల్లో ఉండిపోతారు.ఆయన చూపిన మార్గం ఆయన స్ఫూర్తి బ్రతికే ప్రతి మనిషికి చేరగలిగే బాట...ఇది కూడా ఆయన గొప్పతనాన్ని ప్రజలకు అందించేలా సేవలను స్మరించేలా ఉంటుంది.ఉద్యమా నేతకు ఘనంగా నివాళులు పలికిన ప్రజానికం...

## దశదిన కర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 24(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంద రాజిరెడ్డి మంద ఆది రెడ్డి తల్లి మంద కొంరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈరోజు వారి దశదిన కర్మ కార్యక్రమం ఘనంగా ర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి పాల్గొని, కొంరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో ఇతర పార్టీ నాయకులు, గ్రామ పతినిధులు కూడా పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ క్లస్టర్ ఇంచార్జి ఇంగ్లీ శివాజీ గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనావత్ దేవా పాక్స్ డైరెక్టర్ మంద రాజిరెడ్డి మాజీ సర్పంచ్ రఘుసాల హనుమంతు మంద లింగారెడ్డి, మంద మోహన్ రెడ్డి, కొంకటి వీరమల్లు ఫర్టిలైజర్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ మామిళ్ల రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఇంతల అనంతరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు పెద్దల సాంబరెడ్డి, ఇంగిలి రవీందర్, కదురు మోహన్, గు ఎరుకల రవి, చెంచు కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మా కూడలిలో ఎక్కడ చూసినా..

# రిజర్వేషన్ల ఉత్కంఠ

- రిజర్వేషన్లపై ఆరా తీస్తున్న నాయకులు
- స్థానిక రిజర్వేషన్ మారనున్నాయి
- ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన ఎన్నికల సంఘం



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 24( నినాదం ):** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతుండడంతో రిజర్వేషన్లపై గ్రామాలలో ఉత్కంఠ కొనసాగుతుంది. ఏ క్షణానైనా బీసీ రిజర్వేషన్లకు ప్రత్యేక జీవో విడుదల చేస్తారని ఆ వెనువెంటనే వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ లో పదవులకు వేషంలో ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. ఇప్పటికే సర్పంచులు, ఎంపీటీసీల ఖరారు అయినట్లు సమాచారం. పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారులు నివేదికలు సమర్పించారు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే అధికారులు రిజర్వేషన్లను ప్రకటించనున్నారు వెనువెంటనే ఒకటి రెండు రోజుల తేడాలో పరిషత్ ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని ఉన్నత స్థాయి అధికార వర్గాలు పేర్కొంటున్నాయి పేర్కొన్నాయి.

**రిజర్వేషన్లపై గ్రామస్థాయి నాయకుల ఆరా**

ప్రభుత్వం తాజాగా సూచించిన మార్గదర్శకాల ప్రకారం రిజర్వేషన్లను ఆర్డీవోలు, కలెక్టర్లు నిర్ణయించనున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రిజర్వేషన్ల వివరాలు వెల్లడించకుండా గోప్యతా ప్రకటించడంతో జిల్లాల్లో ఏ ఏ స్థానాలు, ఏ కేటగిరికి దక్కేనోనే ఆసక్తి నాయకుల్లో కనిపిస్తుంది. బీసీలకు గత ఎన్నికల్లో 25% ఉంటే, ఈసారి అది 42 శాతానికి పెరిగింది, రిజర్వేషన్ల సైకిల్ ను ఈసారి అమలు చేయకుండా2008 లో అనుసరించిన రిజర్వేషన్ కేటాయింపు విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదేవిధంగా గత రిజర్వేషన్లు దాదాపు ఉండవని, ఎక్కడైనా స్వల్ప సంఖ్యలో స్థానాలకు ఆయా సామాజిక వర్గాల జనాభా అధికంగా ఉన్నచోట రిజర్వేషన్ సైకిల్ ప్రకారం అనివార్యమైతే తప్ప మారుతాయి అనే సంకేతాలు సర్వత్ర ఉత్కంఠ కొనసాగుతుంది. రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నారనే సమాచారంతో పలువురు నాయకులు వారి స్థానాలు అనుకూలంగా వచ్చే విధంగా అవకాశం ఉన్నాయేమోనని ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా స్థానాలు ఏ వర్గానికి దక్కుతాయనే అంశంపై ఆరా తీసేందుకు ప్రయత్నిస్తున్నారు.

**రంగంలోకి దిగేందుకు నాయకులు మంది మార్బలంతో సంసిద్ధం**

ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థ పోటీ చేసే గద్దెనెక్కాలని తకతహలాడుతున్న నాయకులు క్షేత్రస్థాయిలో రిజర్వేషన్ల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటనకు ముందే రిజర్వేషన్లు ప్రకటించింది. 2019 లో జరిగిన ఎన్నికలలో ఎస్టీలకు 8%, బీసీలకు 25%, మహిళలకు అన్ని కేటగిరీలో 50% రిజర్వేషన్లు కేటాయించారు. ఈసారి ఎస్సీ, ఎస్టి, మహిళలకు రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగుతాయి. బీసీల విషయానికొస్తే 25శాతం నుంచి 42 శాతానికి పెరగనుంది. ఇప్పటికే అన్ని గ్రామాలు, మండలాల్లో, సర్పంచు ఎంపీటీసీలుగా, జడ్పిటిసి ఎంపీపీల పదవులపై ఆశ పెట్టుకున్న స్థానిక నాయకులకు రిజర్వేషన్లు అనుకూలంగావస్తాయని కథన రంగంలో దూకేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొందరు నాయకులు గ్రామాల్లో బతుకమ్మ పండుగలకు పువ్వులను అందజేస్తూ మహిళలను ఓట్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా మరికొందరు గ్రామ కూడలిలో చిన్నపాటి మీటింగ్లో ఏర్పాటు చేసి వారి వర్గం, వారి కులం ఓట్లపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. గ్రామస్థాయి నాయకులందరూ ఎన్నికల కోసం మంది మార్బలాన్ని తయారు చేసుకుంటున్నారు. ఈసారి విజయదశమి జోరుగా నడవ నున్నట్లు సమాచారం.

## దైవకార్యం సన్మార్గానికి, ప్రశాంతతకు నిలయం

- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- దేవాలయం అభివృద్ధికి రూ.25,000 విరాళం అందచేస్తున్న శ్రీనివాస్ గౌడ్



**మహేశ్వరం సెప్టెంబర్ 24 (నినాదం):** మైసిగండిలో బుధవారం ఇస్లావత్ వారి శ్రీ శ్రీ తుల్జా భవాని మాత దేవాలయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, యజ్ఞాలు, హోమాలు నిర్వహించన అనంతరం టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది అనంతరం దేవాలయ అభివృద్ధి మిగిలిపోయిన పనులకు 25000 రూపాయలు విరాళంగా పూజారి భీంజీ భగత్ కు ఇస్లావత్ వంశీయుల సమక్షంలో లో అందించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవ చింతన భక్తి భావం తో మెలగాలని అప్పుడే మనిషికి ప్రశాంత త తో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని మనిషి సన్మార్గం లో పయనించడానికి భక్తి భావం దోహద పడుతుందని భక్తి భావం మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చి క్రమశిక్షణ తో మెలగడానికి అవకాశం ఉంటుందని అన్నారు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట దేవాలయం ప్రారంభం ప్రతిష్టపాకులు రేవల్లి రాజు శర్మ చండీ ఉపసకులు పూజిత పురోహిత రత్న వాస్తు జ్యోతిష స్మార్త పండితులు గారి ఆధ్వర్యంలో పూజా ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమంలో .హిరాసింగ్ నాయక్,యాదగిరి, తులసిరామ్, బిక్కు నాయక్, గోపాల్ నాయక్,జగన్ నాయక్ రాజు నాయక్, రమేష్ నాయక్, రతన్ నాయక్,రాము నాయక్, సాయికుమార్ నాయక్ మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న దశరథ్‌నాయక్



**మహేశ్వరం సెప్టెంబర్ 24 (నినాదం):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం రావిచెడు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ ఇరుముడి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సేవాలాల్ వారసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సేవాలాల్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత తమ పైన ఉందని సూచించారు. రానున్న తరాలకు సేవలాల్ మహారాజ్ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాలని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో గిరిజనులపై కుట్ర జరుగుతుందని గిరిజనులందరూ ఒక్కతాటిపై కొచ్చి తమ జాతిపై జరుగుతున్న అన్యాయాన్ని ఖండించడానికి ఏకం కావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ కృష్ణ నాయకులు ధర్మ హుణ్య తిరుపతి భీమ్లాల్ గాస్య భాస్కర్ సందీప్ వినోద్ శంకర్ స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యంగిరా దేవి అవతారంలో ప్రజలకు దర్శనమిచ్చిన దుర్గామాత

- హోమంలో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి, లీడర్ నరసింహారెడ్డి దంపతులు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం):** విజయదశమి శరన్నవరాత్రి వేడుకల్లో వేడుకల్లో భాగంగా మూడవరోజు ప్రత్యంగిరా దేవి అమ్మవారి అవతారంలో దుర్గామాత ప్రజలకు దర్శనమిచ్చారు. ప్రత్యంగిరా దేవి అమ్మవారి ప్రత్యేకత భక్తులందరినీ కూడా చక్కని అనుగ్రహంతో ఆశీర్వదిస్తుంది. ఈ అలంకారంలో అమ్మవారు సింహాసనం పై కూర్చుని ఉంటుంది. గురువారం ప్రత్యంగిరా దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే ఋణ బాధ నివారణ, ఉద్యోగ లాభమునకు, స్థిరాస్తి అభివృద్ధి, దుష్టశక్తి భయ నివారణ, అష్టైశ్వర్య భోగభాగ్యాలు, రాజకీయ పదవీ ప్రాప్తి కలుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మ నిజాంపేట్ లో వెలసిన పురాతన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు ప్రత్యంగినీ దేవి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు ఋణ బాధ నివారణ, ఉద్యోగ లాభము స్థిరాస్తి అభివృద్ధి ప్రాప్తి కలగాలని అమ్మవారిని వేడుకున్నట్లు కొలను శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో వివరించారు. అమ్మవారి ప్రసాదాలతో, మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి విజయదశమి మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, బొర్రా అశోక్, రాజమోహన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ గోడపత్రిక ఆవిష్కరణ

**సిద్దిపేట, నినాదం :** దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణంలో జిల్లా నుండి తన పూర్తి సహాయ,సహకారాలందిస్తానని తెలిపారు దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ సిద్దిపేట జిల్లా చైర్మన్ సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమా రూపకంగా తీసుకొస్తున్న చిత్ర దర్శకులు సేనాపతి బుధవారం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వెళు తున్న క్రమంలో సిద్దిపేట బైపాస్ రోడ్డు కరీంనగర్ మార్గంలో సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ సింగోజు మురళీకృష్ణ ఆచార్యులతో కలిసి సినిమా నిర్మాణ కమిటీ గోడపత్రికను ఆవిష్కరించారు సేనాపతి.ఈ సందర్భంగా సేనాపతి మాట్లాడుతూ జనం కోసం బ్రతికిన పోరాట యోధులు,మహనీయుల్లో దొడ్డి కొమురయ్య ఒకరని అటువంటి మహనీయుడి జీవిత చరిత్రను సినిమా రూపంలో తెరకెక్కిస్తున్నామని ఈ సినిమాకు జనమే నిర్మాతలుగా మారి ప్రతి జిల్లా నుంచి 30 మందిని సహ నిర్మాతలుగా తీసుకొని కమిటీ వేసి సినిమా నిర్మిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా వివిధ జిల్లాల్లో నిర్మాణ కమిటీ,కళాకారుల ఎంపిక కూడా జరుగుతుందని ఇక మిగతా జిల్లాల్లో కమిటీలు వేశాక కళాకారుల ఎంపిక,శిక్షణ అనంతరం సినిమా చిత్రీకరించి విడుదల చేస్తామని తెలిపారు. త్వరలోనే సిద్దిపేట జిల్లా నిర్మాణ కమిటీ సభ్యుల చిత్రపటాలతో కూడుకున్న గోడపత్రికను ఆవిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా చైర్మన్ మురళీకృష్ణ ఆచార్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పయ్యావుల ఎల్లయ్య యాదవ్,మోజెస్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అమ్మవారి అలంకార పూజలో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహాదేవపురంలో యోగాచార్యులు జగన్ గురుజీ ఆధ్వర్యంలో శ్రీ మత యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. శరన్నవరాత్రులలో మూడో రోజు శ్రీ గాయత్రీ దేవి అమ్మవారి అలంకారం పూజ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంతులు గోపికృష్ణ, దీక్ష తీసుకున్న చిన్నారులు సుభాష్ చంద్రబోస్, మురళీకృష్ణ, సోమేశ్, స్వామి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 29 సోమవారము సద్దుల బతుకమ్మ

# అక్టోబర్ 2 గురువారం దసరా

### వేడుకలు నిర్వహించాలని పురోహితులతో నిర్ణయం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు లీడర్ కొలన్ నరసింహారెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ భద్రారెడ్డి, రాజమోహన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు, ప్రజలు, రామ్ పంతులు సమక్షంలో సద్దుల బతుకమ్మ దసరా వేడుకలు నిర్వహించే శుభదినాలపై చర్చలు జరిపారు. సెప్టెంబర్ 29 సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని అక్టోబర్ రెండు సెప్టెంబర్ 29 సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని అక్టోబర్ 2 గురువారం రోజున విజయదశమి వేడుకలు జరుపుకోవాలని వేద పండితుల సమక్షంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి వెంకటేష్, మంగలి ఎల్లయ్య,వడ్ల చారి,బక్క దుర్గయ్య,ఏ యాదయ్య,బక్క నరసింహ,తలారి జీతయ్య, బైండ్ల నాగేష్,బ్యాగరి మహిపాల్,బ్యాగరి సత్యనారాయణ,చాకలి రాజు, బక్కరాజు, బి సత్తయ్య, సదానంద్ మరియు నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.